ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

జాతీయ వార్తలు

తేదీ:30.06.2025 సమయం:19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎల్లుండి, బుధవారం నుంచి ఘనా, ట్రినిడాడ్, టొబాగో, అర్జెంటీనా, బ్రెజిల్, నమీబియా దేశాల పర్యటనకు బయలుదేరి వేళతారు.
2. జంతువుల వ్యాధుల నివారణలో - టీకాలు కీలక పాత్ర పోషిస్తాయని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు.
3. తెలంగాణ రాష్ట్రం - సంగారెడ్డి జిల్లాలోని పాశమైలారం పారిశ్రామిక వాడలోని ఫార్మా ఫ్యాక్టరీలో ఈ ఉదయం జరిగిన పేలుడు ఘటనలో 12 మంది మరణించారు. 26 మంది గాయపడ్డారు.
4. వింబుల్డన్ టెన్నిస్ 2025 ఈరోజు లండన్‌లోని ఆల్ ఇంగ్లాండ్ క్లబ్‌లో ప్రారంభం అవుతుంది.

--------------------

**MEA-PM-VISIT**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎల్లుండి, బుధవారం నుంచి ఘనా, ట్రినిడాడ్, టొబాగో, అర్జెంటీనా, బ్రెజిల్, నమీబియా దేశాల పర్యటనకు బయలుదేరి వేళతారు. న్యూఢిల్లీలో విదేశాంగ మంత్రిత్వ శాఖ ఆర్థిక సంబంధాల కార్యదర్శి - దమ్ము రవి మీడియాతో మాట్లాడుతూ... ప్రధానమంత్రి ఐదు దేశాల పర్యటనలో బాగంగా మొదట వచ్చే నెల 2, 3 తేదీల్లో ఘనాలో పర్యటిస్తారని, ఇది ఘనాలో ప్రధానమంత్రి తొలి పర్యటన అని, ఘనా అధ్యక్షుడితో మోదీ ద్వైపాక్షిక చర్చలు జరుపుతారని చెప్పారు. ఆర్థిక, ఇంధన, రక్షణ, అభివృద్ధి సహకార రంగాల్లో భాగస్వామ్యాన్ని పెంపొందించుకోవడానికి మరిన్ని మార్గాలు అన్వేశించడంపై వారు దృష్టి సారిస్తారు.

**S/B- Dammu Ravi**

**NSD**

-------------------

**DAY. PREZ - UTTAR PRADESH**

జంతువుల వ్యాధుల నివారణలో - టీకాలు కీలక పాత్ర పోషిస్తాయని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. ఈ రోజు ఉత్తరప్రదేశ్ లోని బరేలీలో జరిగిన - ఇండియన్ వెటర్నరీ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ - 11వ స్నాతకోత్సవంలో ప్రసంగిస్త ముర్ము.... గ్రామీణ ప్రాంతాల్లో అందుబాటులో ఉన్న పశువైద్య సంరక్షణ ప్రాముఖ్యత గురించి చెప్పారు. జంతు ఆరోగ్య ఉత్సవాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచించారు. జంతువులకు సకాలంలో వైద్య చికిత్స అందించడానికి గ్రామాల్లో ఈ ఉత్సవాలు నిర్వహించాలని అన్నారు. జంతువులకు సేవ చేయడం నైతిక బాధ్యత అని, గుర్తు చేశారు.

**బైట్- ద్రౌపది ముర్ము**

కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మాట్లాడుతూ.. భారత పశువైద్య పరిశోధన సంస్థ - తన పరిశోధనలు, వ్యాధి నిర్ధారణల ద్వారా ప్రపంచానికి దిశా నిర్దేశం చేసిందని అన్నారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ మాట్లాడుతూ.. ఈ సంస్థ జంతువుల ఆరోగ్య విషయంలోనే కాకుండా మానవ ఆరోగ్యంలో కూడా ముఖ్యమైన కృషి చేస్తోందని అన్నారు. కోవిడ్-19 కాలంలో ఈ సంస్థ 2 లక్షలకు పైగా పరీక్షలు నిర్వహించిందని చెప్పారు. రేపు, రాష్ట్రపతి ఉత్తరప్రదేశ్‌లోని మొట్టమొదటి మహాయోగి గురు గోరఖ్‌నాథ్ ఆయుష్ విశ్వవిద్యాలయాన్ని, అకడమిక్ బ్లాక్, ఆడిటోరియం పంచకర్మ కేంద్రాన్ని ప్రారంభిస్తారు. సోన్‌బర్సాలోని మహాయోగి గోరఖ్‌నాథ్ విశ్వవిద్యాలయం ఆరోగ్యధామ్ క్యాంపస్‌లో బాలికల హాస్టల్‌కు శంకుస్థాపన చేస్తారు.

**NSD**

-------------------

**BREAK....**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

---------------------

**SITHARAMAN- VISIT**

ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ జూలై 5 వరకు స్పెయిన్, పోర్చుగల్, బ్రెజిల్ దేశాలలో పర్యటిస్తారు. స్పెయిన్ పర్యటన సందర్భంగా మంత్రి ఐక్యరాజ్యసమితి నిర్వహించే 4వ అంతర్జాతీయ ఆర్థికాభివృద్ధి సదస్సు-FFD4కు హాజరవుతారు. సెవిల్ నగరంలో జరిగే అంతర్జాతీయ వ్యాపార వేదిక నాయకత్వ సదస్సులో పాల్గొని కీలక ప్రసంగం చేస్తారు. ఈ సందర్భంగా నిర్మలా సీతారామన్ - జర్మనీ, పెరూ, న్యూజిలాండ్‌కు చెందిన సీనియర్ మంత్రులను, యూరోపియన్ పెట్టుబడి బ్యాంక్ అధ్యక్షుడిని కలుసుకుంటారు. పోర్చుగల్ పర్యటనలో మంత్రి ఆ దేశ ఆర్థిక మంత్రితో ద్వైపాక్షిక సమావేశం నిర్వహిస్తారు. బ్రెజిల్ పర్యటనలో కేంద్ర మంత్రి - న్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్ 10వ వార్షిక సమావేశంలో ప్రసంగిస్తారు. రియోడి జనీరోలో జరిగే మొదటి బ్రిక్స్ ఆర్థిక మంత్రులు, సెంట్రల్ బ్యాంక్ గవర్నర్ల సమావేశానికి మంత్రి హాజరవుతారు.

**NSD**

-------------------

**EXPLOSION**

తెలంగాణలోని సంగారెడ్డి జిల్లాలోని పాశమైలారం పారిశ్రామిక ప్రాంతంలోని ఫార్మా ఫ్యాక్టరీలో ఈ ఉదయం జరిగిన పేలుడు ఘటనలో 12 మంది మరణించారు. 26 మంది గాయపడ్డారు మరో నలుగురు కార్మికులు శిథిలాల కింద చిక్కుకున్నట్లు రాష్ట్ర కార్మిక మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. సిగాచి పరిశ్రమలో పేలుడు సంభవించిందని, దీనితో భారీ మంటలు చెలరేగాయని, ఆ ప్లాంట్‌లోని కొన్ని భవనాలు కాలిపోయాయని ఆయన అన్నారు. ఈ ప్రమాదంపై విచారణ జరపనున్నట్లు మంత్రి తెలిపారు.

**బైట్ వివేక్ వెంకటస్వామి**

కాగా సంఘటన స్థలానికి వెంటనే 11 అగ్నిమాపక యంత్రాలు చేరుకుని మంటలను అదుపు చేయగలిగాయి. సంఘటన జరిగిన సమయంలో దాదాపు 30 మంది కార్మికులు విధుల్లో ఉన్నారని ఫ్యాక్టరీ యాజమాన్యం తెలిపింది. ఐదుగురు కార్మికులు అక్కడికక్కడే మరణించగా, మరికొందరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. ఈ పేలుడు కారణంగా ఫ్యాక్టరీ తయారీ, పరిపాలనా భవనాలకు కూడా తీవ్ర నష్టం వాటిల్లింది. జిల్లా కలెక్టర్ ప్రవీణ్య, పోలీసు సూపరింటెండెంట్ పరితోష్ సంఘటనా స్థలాన్ని సందర్శించి సహాయ, రక్షణ చర్యలను పర్యవేక్షిస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విషాదం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రాణాలను కాపాడటానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గాయపడిన వారికి సాధ్యమైనంత ఉత్తమమైన వైద్య సంరక్షణ అందేలా చూడాలని కూడా ఆయన ఆదేశించారు.

**DESK**

----------------------

**ADD EXPLOSION**

కర్మాగారంలో జరిగిన అగ్ని ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబాలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాన మంత్రి నరేంద్ర మోది సంతాపం తెలిపారు. ఈ విషాదం తీవ్ర విచారం కలిగించిందని రాష్ట్రపతి ఒక సామాజిక మాధ్యమ పోస్ట్ లో తెలిపారు. అలాగే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రెండు లక్షల రూపాయల చొప్పున ఎక్స్ గ్రేషియాను, ప్రమాదంలో గాయపడిన వారికి 50 వేల రూపాయలను ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి నుండి నరేంద్ర మోది ప్రకటించారు.

**NSD**

------------------

**GOVERNOR**

తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఈరోజు న్యూఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కలుసుకున్నారు. ఈ సమావేశంలో వారు తెలంగాణకు సంబంధించిన వివిధ అభివృద్ధి అంశాలపై చర్చించారు.

**DESK**

---------------------

**RAMACHANDRA**

భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర తదుపరి అధ్యక్షుడిగా మాజీ ఎంఎల్‌సి రామచంద్రరావు పేరును పార్టీ అధిష్టానం ఖరారు చేసింది. కేంద్ర నాయకత్వం ఆదేశాల మేరకు రామచంద్రరావు ఈ మధ్యాహ్నం నామినేషన్ పత్రాలను దాఖలు చేశారని పార్టీ వర్గాలు తెలిపాయి. కాగా ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగేలా చూసేందుకు, రామచంద్రరావు అభ్యర్థిత్వాన్ని పార్టీ అధిష్టానం బలపరిచిందని  బిజెపి వర్గాలు తెలిపాయి. ఈ ఎన్నిక  పూర్తయ్యాక, పార్టీ రాష్ట్ర శాఖ కొత్త అధ్యక్షుడి ఎన్నిక ప్రకటనను రేపు విడుదల చేస్తారు.

**DESK**

---------------------

**RAJA SINGH**

గోషామహల్ బిజెపి ఎమ్మెల్యే రాజా సింగ్ ఈరోజు బీజేపీ పార్టీకి రాజీనామా చేశారు.  కొత్త రాష్ట్ర అధ్యక్షుడిని నియమించడం పట్ల తాను నిరాశ చెందానని రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర బొగ్గు మంత్రి కిషన్ రెడ్డి కి రాసిన లేఖలో రాజాసింగ్ పేర్కొన్నారు.

**DESK**

---------------------

**IMD-WEATHER**

ఈరోజు జార్ఖండ్‌లోని కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. బీహార్, ఛత్తీస్‌గఢ్, తూర్పు మధ్యప్రదేశ్, హర్యానా, చండీగఢ్, ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్, ఒడిశా, పంజాబ్, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, విదర్భలలో కూడా ఈరోజు భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని ఆ శాఖ పేర్కొంది. వచ్చే 7 రోజుల్లో కొంకణ్, గోవా, మధ్య

మహారాష్ట్రలోని కొన్ని ప్రాంతాలు, గుజరాత్ లో కూడా ఇలాంటి పరిస్థితులు ఉంటాయని వాతావరణ శాఖ తెలిపింది.

**NSD**

-------------------

**WIMBLEDON 2025**

వింబుల్డన్ టెన్నిస్ 2025 ఈరోజు లండన్‌లోని ఆల్ ఇంగ్లాండ్ క్లబ్‌లో ప్రారంభం అవుతుంది. జులై 13న పురుషుల సింగిల్స్ ఫైనల్‌తో ముగుస్తుంది. తాజాగా, రెండుసార్లు డిఫెండింగ్ ఛాంపియన్ కార్లోస్ అల్కరాజ్, ప్రపంచ నంబర్ 1 జానిక్ సిన్నర్, 24 సార్లు గ్రాండ్‌స్లామ్ విజేత నోవాక్ జొకోవిచ్ లు టైటిల్‌ను కాపాడుకోవాలని చూస్తున్నారు. నలుగురు భారతీయ టెన్నిస్ ఆటగాళ్ళు వింబుల్డన్ 2025లో పాల్గొంటారు, పురుషుల డబుల్స్ లో రోహన్ బోపన్న, యుకీ భంబ్రి, రిత్విక్ బొల్లిపల్లి, ఎన్. శ్రీరామ్ బాలాజీ పాల్గొంటారు.

**NSD**

-------------------

**CLOSING**

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం.... తిరిగి రేపు ఉదయం 7 గంటల 05 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

------------------

**DIWAKER EP-I**
**30.06.2025**
**MEA-PM-VISIT**

Prime Minister Narendra Modi will embark on a five-nation visit to Ghana, Trinidad and Tobago, Argentina, Brazil, and Namibia beginning Wednesday. Addressing a special media briefing in New Delhi, Secretary, Economic Relations in the External Affairs Ministry, Dammu Ravi said, the Prime Minister will undertake a visit to Ghana from 2nd to 3rd of next month on the first leg of his five-nation tour. This will be his first ever

bilateral visit to Ghana. He said, Mr. Modi will hold talks with the President of Ghana. Both the nations will review the strong bilateral partnership and discuss further avenues to enhance economic, energy, and defence collaboration, and development cooperation partnership.

**(S/B- Dammu Ravi)**

**<><><> Bhupendra/1600**

**DIWAKER EP-I 30.06.2025**

**PREZ, PM-TELANGANA**

**President Droupadi Murmu and Prime Minister Narendra Modi have expressed condolences to the victims of a fire accident at a factory in Telangana's Sangareddy today. In a social media post, President Murmu said that she is deeply saddened by the tragedy and extended support to the bereaved families. She has prayed for the speedy recovery of those injured.**

Mr Modi has announced an ex-gratia of two lakh rupees to the next of kin of each deceased from Prime Minister's National Relief Fund and 50 thousand rupees to those injured in the accident.

**<><>ADARSH/SAKLEN/1557**

**GAURAV DP-I**

**30.06.2025**

**IMD-WEATHER**

The India Meteorological Department (IMD) has forecast extremely heavy rainfall at isolated places over Jharkhand today. The weather agency predicted heavy to very heavy rainfall over Bihar, Chhattisgarh, East Madhya Pradesh, Haryana, Chandigarh, Delhi, Himachal Pradesh, Odisha, Punjab, Uttar Pradesh, Uttarakhand and Vidarbha today. The met department estimated similar conditions over Konkan, Goa, Ghat areas of Madhya Maharashtra, and Gujarat during next 7 days.

According to the IMD, Delhi is expected to witness light to moderate rainfall today.

**SAKLEN/1324 HRS**

**GAUAV** **DP-1**
**30.06.2025**

**SITHARAMAN- VISIT**

Finance Minister Nirmala Sitharaman has embarked on official visit to Spain, Portugal and Brazil till 5th of July. During her visit to Spain, The Minister will will attend the 4th International Conference on Financing for Development-FFD4 organised by the United Nations, and deliver a statement. The conference will address new and emerging issues, and the urgent need to fully implement the Sustainable Development Goals, and support reform of the international financial architecture. FfD4 will also assess the progress made in the implementation of the Monterrey Consensus, the Doha Declaration and the Addis Ababa Action agenda. She will also participate and deliver a keynote address at the International Business Forum Leadership Summit in the city of Sevill On the sidelines of the FFD4, The Minister will meet senior ministers from Germany, Peru and New Zealand, and President, European Investment Bank.

During her visit to Portugal, The minister is expected to have a bilateral meeting with her counterpart of Portugal. She will also interact with prominent investors and members of the Indian diaspora. During her visit to Brazil, Union Minister will address the 10th Annual Meeting of New Development Bank as India's Governor. She will also attend 1st BRICS Finance Ministers and Central Bank Governors Meeting (FMCBG) in Rio de Janeiro.

**<><>UK BISWAS/PIB/AMAN/1245 HRS**

**GAURAV :: ABHISHEK** **DP-I**
**30.06.2025**
**DAY. PREZ - UTTAR PRADESH**

President of India Draupadi Murmu has said that vaccination plays key role in prevention of diseases among animals.
addressing the 11th convocation of the Indian Veterinary Research Institute in Bareilly this morning, the President emphasized the importance of accessible veterinary care in rural areas. President Murmu advocated for the regular organization of animal health fairs. She said these fairs should be conducted in villages to provide timely medical treatment to animals. The President underscored the moral responsibility of serving animals,

urging veterinary professionals to remain committed to their training and purpose.

**Byte- Draupadi Murmu**

The president said that the Indian Veterinary Research Institute has achieved many achievements in its journey of 135 years. She said that the research of the scientists of this institute has played an important role in veterinary research.

**Byte- Draupadi Murmu**

Union Agriculture and Welfare Minister Shivraj Singh Chouhan said that the Indian Veterinary Research Institute has provided direction to the world through its research and disease diagnosis. This institute has played a major role not only in veterinary research but also in rural development.
Uttar Pradesh Chief Minister Yogi Adityanath said that the Indian Veterinary Research Institute has been making important contributions not only in the field of animal health but also in human health. This was evident during the COVID-19 period when the institute conducted over 2 lakh tests.
The President will also attend the inaugural convocation of AIIMS Gorakhpur today, where she will confer medals on meritorious students.
Tomorrow, the President will inaugurate Uttar Pradesh's first Mahayogi Guru Gorakhnath AYUSH University in the morning. In the afternoon, she will inaugurate the academic block, auditorium, and Panchkarma Centre, and lay the foundation stone for the girls' hostel at Mahayogi Gorakhnath University's Arogyadham campus in Sonbarsa.

**OM AWASTHI/LUCKNOW/WHATSAPP/1214 HRS**

**GOVERNOR:** State Governor Jishnu Dev Varma, called on Prime Ministe Narendra Modi, today at New Delhi. During the meeting, they discussed various developmental issues pertaining to Telangana. PN

**EXPLOSION:** Twelve people were killed and 26 others injured, some of them critically, following an explosion in a chemical reactor at a pharma factory in the Pashamylaram industrial area of Sangareddy district in Telangana this morning. According to State Labour Minister Vivek Venkataswamy said, four more workers are reported trapped under debris.

He said the explosion occurred at Sigachi Industries, triggering a massive fire that engulfed parts of the facility. Immediately 11 fire engines rushed to the spot and managed to bring the blaze under control. Factory management stated that around 30 workers were on duty at the time of the incident. While five workers died on the spot, others succumbed to injuries at the hospital. The explosion also caused severe damage to factory's manufacturing and administrative buildings. District Collector Praveenya and Superintendent of Police Paritosh visited the site and are supervising relief and rescue operations. Chief Minister Revanth Reddy expressed deep grief over tragedy and directed officials to take all necessary steps to save lives. He also instructed them to ensure the injured receive the best possible medical care.PTC/SR

**RAMACHANDRA:** The suspense over the next president of the Telangana unit of the Bharatiya Janata Party (BJP) has come to an end, with the party high command finalising the name of senior leader and former MLC Ramachandra Rao for the top post. Following the directive from the Central leadership, Ramachandra Rao filed his nomination papers this afternoon, party sources said. The sources added that the BJP leadership in order to ensure a smooth election process, the high command arrived at a consensus on Ramachandra Rao’s candidature. The election and formal announcement of the new State president is scheduled for tomorrow. SDP

**RAJA SINGH:** Goshamahal BJP MLA Raja Singh quit the party today. In a letter addressed to State president and Union Coal Minister Kishan Reddy, the Goshmahal MLA said in the letter that he was disappointed at the appointment of new State president. He also said the appointment of new Head of the Party comes at a time when BJP stands at threshold of forming its first government in Telangana. He felt such a choice raises serious doubts on the direction the party is heading to. PN